తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
23 మార్చి 2024
పేజీలు : 08



# ఆదమరిస్తే ఆగమైతం..!



## జాగ్రత్తగా ఉండండి..!

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ఆదమరిస్తే ఆగమైతం జాగ్రత్తగా ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో, బాలుర కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ సందర్భంగా మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి పలువురు వాకర్స్‌తో మాట్లాడారు. కలివిడిగా మైదానంలో తిరిగి పలు అంశాలపై వాకర్స్ తో ముచ్చటించారు.ఇండోర్ స్టేడియంలో కాసేపు క్రీడాకారులతో కలిసి ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చల్లా ఆనంద్ గౌడ్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఎంపి స్థానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంచార్జి గా కొనసాగుతున్నారని, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ను అన్నివిధాలా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఆయనకు ఉందని , అభివృద్ధి చేసుకొనుటకు ఇంతకుమించిన అవకాశం మనకు రాదని ఆయన స్పష్టం చేశారు. మెయిన్‌లో..



## నరేంద్ర మోదితోనే దేశ అభివృద్ధి సాధ్యం

### మహిళమోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహిళలను ప్రధాని మోదీ నారిశక్తి గా అభివర్ణింస్తుంటే కొందరు ప్రతిపక్ష నేతలు అవహేళన చేస్తున్నారని బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి విమర్శించారు. 4లో..

## ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి రవి నాయక్




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు నిర్దేశిత సమయంలోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వెబ్ క్స్ ద్వారా మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఏఆర్‌ఓలు, జిల్లా నోడల్ అధికారులు, తహశీల్దార్ల తో పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్ల పై నోడల్ అధికారులతో కేటాయించిన ఎన్నికల పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా నోడల్ అధికారులు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఇతర జిల్లాల నోడల్ అధికారులతో సమన్వయంతో ఎన్నికల పనులు నిర్వర్తించాలని సూచించారు. మిగతా4లో

## నేను పక్కా లోకల్

### మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మెయిన్‌లో



## సంపత్ రాజకీయాలు జీవనోపాధి కోసమే

- మమ్ముటికి నరేంద్ర మోడీ హయంలోనే వర్గీకరణ సాధ్యం
- ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్‌కు చిత్త శుద్ధి లేదు
- 10 ఏళ్లలో ఒక్క రోజు కూడా వర్గీకరణ గురించి మాట్లాడని అధినాయకత్వం
- కోళ్ళ శివ మాదిగ జాతీయ ప్రధాన కార్యదర్శి 4లో..





## పేట ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ పరిశీలించారు.ఈ నెల 28 న జరిగే మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసేందుకుగాను అదనపు కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని అక్కడి గదులను, కార్యాలయ ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ బాక్సులను ఎక్కడ పెట్టాలి మీగతా 4లో..


## విలేకరులు కావలెను

ప్రముఖ తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి తెలుగు దిన పత్రిక
యందు పని చేయుటకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని
ఈ క్రింది ప్రాంతాలకు రిపోర్టర్లు కావలెను.

కొల్లాపూర్ ఆర్‌సి, ఊర్కొండ, బల్మూర్
వంగూరు, వెల్దండ, ఉప్పునుంతల, చారగొండ,
కల్వకుర్తి రూరల్, అచ్చంపేట రూరల్

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
తెలుగు దినపత్రిక

సంప్రదించవలసిన చిరునామా :
H No-6-2-2727A &, Flat No-119 & 1201St Floor, Down Town Mall, Lakdikapool, Khairatabad, Hyderabad, Telangana.
9848466603, 9550966456

# రాజ్యాంగాన్ని రక్షించేది కాంగ్రెసే

## ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సింది మేధావులే



**కోడేరు మార్చి 22 (జనం సాక్షి)**

కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు కేవలం మాల మాదిగల సంబంధించిన విషయం కాదు. కొందరు కావాలని మతతత్వ శక్తులను కాపాడుతూ దేశం నాశనం చేయడానికి ఆడుతున్న డ్రామాలో ఒక నాటకం.దీన్ని ప్రతి మాదిగ బిడ్డ ఆలోచిస్తున్నారు రాజ్యాంగం ఎవరి ద్వారా నాశనం అవుతుంది.రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే రాబోయే ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇచ్చినా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడానికి మాదిగలు కలిసికట్టుగా పని చేయాలని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఒక మాదిగ బిడ్డగా నా జాతికి విజ్ఞప్తి చేస్తున్నాను. 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తాం అని మాట్లాడుతున్న బిజేపి వైపు ఉంటారా మాదిగలు.. లేక 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఏనాడన్న కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని మారుస్తానని. అన్నదా ? కావున ఓ నా జాతి బిడ్డలారా ఎవరో కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం జాతిని వాడుకుంటున్న నాయకులకు బుద్ధి చెప్పాలంటే కచ్చితంగా నాగర్కర్నూల్ పార్లమెంటు టికెట్ ఎవ్వరికీ ఇచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ ప్రజలను కార్యకర్తలను కోరారు.

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న ఐసిడిఎస్ అధికారులు

### మైనర్ బాలిక సఖి కేంద్రానికి తరలింపు

**కొల్చారం మార్చి 22 (జనం సాక్షి)**

కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో మైనర్ బాలిక వివాహాన్ని ఐసిడిఎస్ అధికారులు శుక్రవారం అడ్డుకున్నారు. సుమారు 15 సంవత్సరాల వయసు కల బాలిక వివాహం గ్రామంలో జరుగుతున్నట్లు టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చిన సమాచారం మేరకు ఐసిడిఎస్ డిసిపిఓ కరుణశీల, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష, ఐసిడిఎస్ ఔట్ రిచ్ వర్కర్ లు సరిత, శంకర్లు కొల్చారం పోలీసుల సహాయంతో గ్రామానికి చేరుకొని బాల్యవివాహాన్ని అడ్డుకున్నారు బాలికను మెదక్‌లోని సఖి కేంద్రానికి తరలించారు. గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జిల్లా బాలిక సంరక్షణ అధికారి కరుణశీల తెలిపారు.



## జల సంరక్షణ సమిష్టి బాధ్యత ప్రతిఒక్కరూ కృషి చేయాలి

### డాక్టర్ పి. యుగెందర్ రెడ్డి

**వనపర్తి బ్యూరో మార్చి 22 (జనం సాక్షి)**

భూగర్భ జలాల పరిరక్షణ ప్రజలందరి సమిష్టి బాధ్యత అని, అందుకు ప్రతిఒక్కరూ కృషీ చేయాలని వనపర్తి జిల్లా హైడ్రో జియాలజిస్ట్ డాక్టర్ పి. యుగెందర్ రెడ్డి తెలిపారు. మార్చి 22 ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా మహిళా డిగ్రీ కళాశాల, బోటని శాఖ ఆధ్వర్యంలో "భూగర్భ జలం-నిర్వహణ" అనే అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్ర్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భూగర్భ జల పరిరక్షణ ప్రజలందరి తక్షణ కర్తవ్యం అని తెలిపారు. నీటి పొదుపు, సంరక్షణ, నీటి లెక్కింపు, ఇంకుడు గుంతల ఎర్పాటు, ఆరుతడి పంటల సాగు తదితర అంశాలపై విద్యార్ధులకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, డాక్టర్ వెంకట ప్రసాద్, గోవర్దన్, స్వాతి, ఆంజనేయులు, శివ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## నల్లవెళ్ళి, ఉయ్యాలవాడ గ్రామాలలోనీ వృద్దులకు రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు

**నాగర్ కర్నూల్ ఆర్సీ 22 (జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పెద్దముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోనీ నల్లవెల్లి గ్రామం మరియు ఉయ్యాలవాడ గ్రామంలోనీ వృద్దులకు సంచార వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ రమేష్ రెడ్డి మాట్లడుతూ, నల్లవెల్లి గ్రామం మరియు ఉయ్యాలవాడ గ్రామంలోనీ వృద్దులకు నేడు వైద్య శిభిరం నిర్వహించడం జరిగిందని. ఈ వైద్య శిబిరాలలో 60 ఏళ్లకు పైబడిన 126 మంది వృద్దులకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్దులందరికి మధుమేహం బిపి. పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో హైపర్ టెన్షన్, డయాబెటిక్ మందులు మరియు మల్టీవిటమిన్, కాల్షియం టానికులు, కంటి చుక్కల మందులు అందించడంతో పాటు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలను తెలియజేశారు. ఈ క్యాంపులో జిల్లా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి. కుమార్, పర్యవేక్షణా అధికారి కేశవులు, వినోద్, ఏ. ఎన్. ఎమ్. జ్యోతి, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రజాకార్ ఉచిత సినిమా ప్రదర్శనకు అన్యుహాస్పందన

**మఖ్తల్ మార్చి 22 (జనం సాక్షి)**

మక్తల్ పట్టణంలోని రాఘవేంద్ర థియేటర్లో విశ్వహిందూ పరిషత్, బజరంగ దళ్ ఆధ్వర్యంలో రజాకర్ సినిమా ఉచిత ప్రదర్శనకు అనూహ్యమైన స్పందన లభించింది. ప్రజలు భారీగా తరలివచ్చారు. సినిమా ప్రదర్శన కన్నా ముందు భరతమాత చిత్రపటానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రజాకార్ల పాలన నుండి తెలంగాణ విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన మహనీయుల వీరగాథను, రజాకారులపై విరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన మహనీయుల చరిత్రను, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు సినిమాలో చూపించడం జరిగిందని నేటి తెలంగాణ ప్రజలు ప్రతి ఒక్కరు సినిమాను తిలకించి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను, దేశభక్తిని, పెంపొందించుకొని ధర్మాన్ని కాపాడే దిశగా ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్



ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి. భీమ్ రెడ్డి, భజరంగదళ్ జిల్లా సహ ప్రముఖ్ వాకిటి రమేష్, ప్రఖండ ప్రముఖ్ పసుపుల భీమేష్, మండల ప్రముఖ్ రాహుల్, నరేష్ కుమార్, ప్రకాష్, ఓం ప్రకాష్,జైపాల్, శ్రీధర్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్ని వీర్ సైనికుల ఎంపికపై అవగాహన సదస్సు



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 22 (జనం సాక్షి):**

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్ని వీర్ సైనికుల ఎంపికపై శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి ఎం గోవింద రాజులు మాట్లాడుతూ యువత దేశానికి తరగని సంపద ఆ యువత దేశ రక్షణలో ఉండి కాపాడేందుకు ముందుకు రావాలని త్రివిధ దళాల ఒకటైన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్ని వీరులు సైనికులు ఎంపికలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వింగ్ కమాండర్ అను ప్రీతి మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్ని వీరులు సైనికులు మూడు విడతలుగా ఆన్లైన్ పరీక్ష, ఫిజికల్ టెస్ట్, మెడికల్ టెస్ట్ పాల్గొనాలన్నారు. ఎన్.సి.సి -సి సర్టిఫికేట్ ఉంటే ఎంపిక లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. యువత వ్యసనాలకు బానిస కాకుండా దేశ రక్షణ కోసం భాగస్వాములు కావాలని జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఎం.పాండు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కమర్ సుల్తాన, కమాండర్ సందీప్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత

**మల్దకల్ మార్చి 22 (జనం సాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండల నేపథ్యంలో ప్రయాణికుల, బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని సరితమ్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసి అమరవాయి కృష్ణారెడ్డి,లతీపురం వెంకట్రాంరెడ్డీ, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, గోపాల్, బి కే లక్ష్మన్న, సామెల్, బండ భాస్కర్, నాగరాజు, ధోని ఆంజనేయులు దేవరాజు, తిప్పన్న, రాజు, వెంకటేష్, చిన్న సంజన్న, నాగేందర్ యాదవ్, పులిపాటి వెంకటేశ్, పరశురాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీజింగ్ చేసిన కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ అకౌంట్లను వెంటనే ఆక్టివ్ చేయాలి


## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాలలో నిరసన

**చేర్యాల మార్చి 22 (జనం సాక్షి):**
ఫ్రీజింగ్ చేసిన కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ అకౌంట్లను వెంటనే ఆక్టివ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏవైసీ ప్రెసిడెంట్ కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను తన చెప్పు చేతుల్లో పెట్టుకొని దేశంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ రాజకీయ కార్యకలాపాలు చేయకుండా ఇబ్బంది పెట్టే ఉద్దేశమేనని, ఈ అకౌంట్లో ఫ్రీజింగ్ దేశంలో ఎలక్ట్రోరల్ బాండ్ల ద్వారా అత్యధిక



డొనేషన్లు సుమారు 78శాతం బిజెపి పార్టీకి రావడం జరిగింది, కాంగ్రెస్ పార్టీకి కేవలం 16శాతం మాత్రమే వచ్చినటువంటి డొనేషన్లను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకోకుండా చేసే తద్వారా కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టాలని పక్షపాత ధోరణితో బిజెపి వ్యవహరిస్తుందని విమర్శించడం జరిగింది, వెంటనే కాంగ్రెస్ పార్టీ ఎకౌంట్లో అన్నిటిని యాక్టివ్ చేయాలని లేదంటే యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, తుమ్మలపల్లి సంజీవులు, సందుల సురేష్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బందెల మహిపాల్ రెడ్డి, దాసరి శ్రీకాంత్, కాశెట్టి ఉపేందర్, నీలం సన్నీ, ప్రసాద్, గుస్క కృష్ణ, వినీత్, బాలరాజు, సాయి రాకేష్, కనకచంద్రం, బాబు, రాజు, చంద్రమోళి, శ్రీశైలం, సురేష్, సత్యనారాయణ, భాను, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షులుగా జానకిరామ్ గౌడ్



జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**తూప్రాన్ మార్చి 22(జనం సాక్షి):**
తూప్రాన్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా భూమన్న గారి జానకిరామ్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని భారతదేశంలో మళ్లీ మోడీ రాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేయాలని జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం జానకిరామ్ గౌడ్‌కు నియామక పత్రాన్ని అందించారు. నూతనంగా ఎన్నికైన జానకిరామ్ గౌడ్ ఎంపీ అభ్యర్థి రఘునందరావ్‌ను కలిసి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో అన్ని వర్గాలను కలుపుకొని సమైక్యంగా భారతీయ జనతా పార్టీకి ఓటు వేయడానికి కృషి చేస్తానని అన్నారు ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రతి ఓటర్లు కలుస్తూ రఘునందన రావును గెలిపించాలని కోరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మెంబర్ బండారు దుర్గరాజు యాదవ్, మాజీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వర్గం మురళి, దాటి విట్టల్ కార్తీక్ గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ల తవ్వకాలతో గుంతల మయమైన రోడ్డు

### వాహనాల ప్రయాణంతో ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

**చేర్యాల మార్చి 22 (జనం సాక్షి) :**
చేర్యాల మండల కేంద్రం నుండి పెద్దమ్మ గడ్డ వరకు వెళ్లే రహదారి తవ్వకాలతో గుంతలు గుంతలుగా మారి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం, రోడ్డు రవాణా శాఖ కోట్ల రూపాయలు ఖర్చు చేసి నూతన రోడ్ల నిర్మాణం చేపడుతుంటే కొత్తగా వేసిన రోడ్లను నిత్యం ప్రజలు వారి వ్యక్తిగత అవసరాల కోసం తవ్వకాలు జరిపి పూడ్చకుండా వదిలేస్తున్నారు. దీంతో గుంతల మయమైన రోడ్డు వెంట వచ్చిపోయే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనేకమందికి గాయాలై ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. చేర్యాల మండల కేంద్రం మీదుగా ఆకునూరు, ధూల్మిట్ట, నంగునూరు, హుస్నాబాద్, సిద్దిపేట ప్రాంతాలకు వందలాదిమంది వివిధ వాహనాలపై వెళ్తుంటారని ఇలాంటి ప్రదేశాల్లో కొత్త రోడ్లను ఇష్టారాజ్యాంగ తవ్వడం పట్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డు రవాణా శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేసి రోడ్డు తవ్వకాలు జరిపే వారిపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దొమ్మాటలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**దౌల్తాబాద్ మార్చి 22(జనం సాక్షి).**
స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో మిగతా విద్యార్థులకు విద్యాబోధన చేశారాని దొమ్మాట శ్రీ సాయి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు రజిత అన్నారు. దౌల్తాబాద్ మండలంలో దొమ్మాట గ్రామంలో శ్రీ సాయి విద్యాలయంలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రజిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి విద్యార్థులకు స్వయంగా ఉపాధ్యాయ విధుల పట్ల పాఠశాల విధులు సమాజ తీరుపై అవగాహన కలిగే విధంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి మిగతా



తరగతి విద్యార్థులకు ఒకరోజు విద్యా బోధన చేయడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులుగా మైముద్దీన్, డీఈవోగా ప్రణయ్, ఎంఈవో గా సమీక్ష, ఉపాధ్యాయులుగా అన్విత, సమన్విత, శ్రావ్య, ప్రత్యూష, సాత్విక, రేవతి, అక్షిత, లాస్య, భాను, ఆదినాథ్, వివేక్, ప్రణీత్, వంశీ, తేజస్విని, విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా పాఠ్యాంశాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా మండల కమిటీ ఎన్నిక



**టేక్మాల్ మార్చి 22 జనం సాక్షి:**
బిజెపి గెలుపే లక్ష్యంగా మండల అధ్యక్షులు నవీన్ గుప్తా, జిల్లా కార్యదర్శి నాయికోటి శ్యామయ్య, ఫుల్ టైమర్ కృషి పండిట్ మాజీ మండల అధ్యక్షులు ఎల్లుపేట రాజు, శివ గౌడ్ ల సమక్షంలో మండల కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి సిద్ధిరాములు, వడ్డే రాములు, ఉపాధ్యక్షులుగా కే దుర్గయ్య, ఎం అంబయ్య, వి రాములు, శేఖర్ గౌడ్, కార్యదర్శులుగా మోహన్, చంద్రశేఖర్, బేతయ్య, లింగం, నాగరాజు కోశాధికారిగా దుర్గాప్రసాద్, యువ మోర్చా అధ్యక్షులుగా పవన్ కుమార్, దళిత మోర్చా అధ్యక్షులుగా శంకర్, బీసీ మోర్చా అధ్యక్షులుగా శేఖర్, గిరిజన మోర్చా అధ్యక్షులుగా సేనాపతి కార్యవర్గ సభ్యులుగా అనిల్, శంకర్, శ్రీనివాస్, నాని, రమేష్ యాదవ్, సాయిరాం, కుమార్ సురేష్, ప్రభుకుమార్, ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



## వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

**కోహెడ మార్చి 22 జనం సాక్షి:**
మండలంలోని వరికోలు గ్రామంలో శుక్రవారం వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతుల వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగు అలాగే మెడవిరుపు తెగులు ఉధృతి గమనించడం జరిగింది అన్నారు. వాటి నివారణకు రైతులు గట్ల వెంబడి కలుపు మొక్కలను తొలగించాలని అలాగే మొగి పురుగుకి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 75%ఎస్‌జీ 200గ్రా ఎకరానికి లేదా క్లోరంత్రనీలిప్రోల్ 18.5% ఎస్సీ 60మీలీ ఒక ఎకరానికి పిచికారీ చేయాలి అలాగే మెడవిరుపు తెగులు నివారణకు పికాక్సిస్ట్రోబిన్ 6.8% ట్రైసైక్లోజోల్ 20.3%ఎ స్సీ 400మీ లీ లేద టేబుకోనోజోల్ 50 ం ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 25డబ్ల్యూజీ 80-120గ్రా ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.



## నల్ల రుసుమును రద్దు చేయండి

**తూప్రాన్ మార్చి 22( జనం సాక్షి):**
తూప్రాన్ మున్సిపల్ పరిధిలో నీటి నల్ల రుసుము 100 రూపాయలు రద్దు చేయాలని తూప్రాన్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వినతి పత్రం సమర్పించారు. తూప్రా మున్సిపల్ పరిధిలో కోతుల బెడద కుక్కల బెడద చాలా ఉందని వాటిని నివారించాలని కోరారు. బ్రాహ్మణపల్లి వెంకటాయపల్లి డంపింగ్ యార్లలో గాలి నీరు వాయు కాలుష్యం రాకుండా చూడాలని కోరారు. వెంకటాపూర్లో క్రీడా ప్రాంగణం మరియు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపల్ పరిధిలో పదో వార్డు గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు నూతనంగా ఎన్నికైన చైర్మన్ జ్యోతి ని కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత రాజు రెడ్డి, సత్యనారాయణ, రవి యాదగిరి, ఎల్లారెడ్డి గుర్రాన్ని రవి, రఘుపతి, మహేందర్ రెడ్డి, రమేష్, తిరుపతి గౌడ్, సంజయ్, నిశాంత్, అనిల్ గోవర్ధన్ రెడ్డి, బిక్షపతి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**మక్తల్ మార్చి 22 (జనంసాక్షి)**
నర్వ మండల కేంద్రంలోని ప్రతిభ హై స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా



నిర్వహించారు. విద్యార్థి ఉపాధ్యాయులు ముందుగా రోజు మాదిరిగానే ప్రేయర్ నిర్వహించి విద్యార్థులను క్లాస్ రూముల లోకి పంపించారు. ముందు ఈరోజు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలను విద్యార్థులకు వేసి జవాబులను రాబట్టారు. అనంతరం ఎవరికి కేటాయించిన పీరియడ్లలో వారు తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు ఉపాధ్యాయులుగా పలువురు వ్యవహరించారు. విద్యా బోధనలో ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధ్యాయులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేట ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి..**

వెయిటింగ్ రూమ్ ఎక్కడ ఉండాలి? పోలీసు బందోబస్తు ఎంత మేర అవసరం అనే అంశాలపై జెడ్పి సీఈవో శైలజ, డి.ఎస్.పి నల్లపు లింగయ్య తో చర్చించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు.అయితే ఎంపీడీవో కార్యాలయం చుట్టూ ఎంఈఓ, డిఈఓ, తహాసిల్దార్, కార్మిక శాఖ కార్యాలయాలు ఉండటంతో ఆయా కార్యాలయాల చుట్టూ సైడ్ వాల్స్ ఏర్పాటు చేసి, ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ కేంద్రానికి ఓటర్లు వచ్చేందుకు ఒక దారిని, ఓటు వేసి తిరిగి వెళ్లేందుకు ఇంకో దారి వేర్వేరు గా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం గదిలోనే బ్యాలెట్ బాక్స్‌లను పెట్టాలని, ఆ గది చుట్టూ బయటి వైపున ఉన్న కిటికీలను మూసివేయాలని, అక్కడున్న బీరువాల చుట్టూ సైడ్ వాల్ కట్టాలన్నారు. వెయిటింగ్ గది వద్ద ఓటర్లకు మంచినీటి వసతిని ఏర్పాటు చేయాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట షామియానాలు వేయించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిసరాలలో 100 మీటర్ల వరకు 144 సెక్షన్ ను అమలు చేయాలని డి.ఎస్.పి నల్లపు లింగయ్య కు అదనపు కలెక్టర్ సూచించారు. పోలింగ్ రోజున శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా బందోబస్తును పటిష్టం చేయాలని ఆయన సూచించారు.అదనపు కలెక్టర్ వెంట ఆర్డిఓ మధుసూదన్, నారాయణపేట తహాసిల్దార్, ఎంపీడీవో, ఇతర రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# నరేంద్ర మోదితోనే దేశ అభివృద్ధి సాధ్యం

**మొదటి పేజీ తరువాయి..**

శుక్రవారం మహబూబ్ నగర్‌లో ఆమె జనం సాక్షితో మాట్లాడుతూ మహిళలని కించపరిచే ప్రతిపక్షాలకు వచ్చే ఎన్నికల్లో ఓటు రూపంలో ఆ పార్టీలకు, ఆ నాయకులకు మహిళలు బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు దేశంలోని 10 కోట్ల మంది మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లు ఇచ్చిందని, మోడీ క్యాబినెట్లో 11 మంది మహిళలకు మంత్రి పదవులు ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు. అంగన్వాడీ, ఆశావర్కర్‌లకు ఆయుష్మాన్ భరత్ వర్తింప చేస్తున్నామని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు . మహిళలను ఫ్రీ బస్సు పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తున్నదని, మహిళలకు ఇస్తామన్న 2500 భృతి ఇప్పటికీ ఇవ్వలేద ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై, ఇచ్చిన హామీల అమలుపై మహిళా లోకం ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం ఇలానే హామీలు ఇచ్చి మోసం చేసిందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని , ఆ పార్టీకి పట్టిన గతే ఈపాటికి కూడా పట్టే అవకాశం ఉందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కకు పెట్టి ప్రతిపక్షాలపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం వెల్లబుచ్చుతుందని కాంగ్రెస్ పై ఆమె విడిచిపడ్డారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని , శత్రుదేశాల నుండి మన దేశాన్ని కాపాడుకునే సత్తా బీజేపీ పార్టీకి, ప్రధాని నరేంద్ర మోడీకే ఉందని ఆమె అన్నారు. మోడీ లాంటి నాయకుడు దేశానికి ప్రధాని కావడం వల్ల దేశ ప్రజలకు గర్వించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత మాటలను ప్రజలకు వివరించి, కేంద్ర ప్రభుత్వం ప్రజల సక్షేమం కోసం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డీకే అరుణ ను గెలిపించేలా బిజెపి మహిళా మోర్చా ముందుండాలని ఆమె సూచించారు. దేశాన్ని పాలించే సత్తా కాంగ్రెస్ లేదని , దేశ ప్రజలు ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీని ప్రధాని చేయాలని తహతలాడుతున్నారని ఆమె పేర్కొన్నారు.

# సంపత్ రాజకీయాలు జీవనోపాధి కోసమే

**నాగర్ కర్నూల్ ఆర్సీ మార్చి 22 (జనం సాక్షి):** ఏఐసీసీ జాతీయ కార్యదర్శి గా ఉండి మాదిగల జనాబా అధికంగా ఉన్న స్థానంలో కూడా సీటు తెచ్చుకోలేనీ రాజకీయా జీవనోపాధి నాయకుడు సంపత్ కుమార్ అని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపిస్తోంది. తెలంగాణలో సామాజిక న్యాయం అమలు జరుగుతుంది అని చెప్పి రేవంత్ రెడ్డి నీ పొగిడే ముందు అధికారం లోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు జరిగిన రాజకీయ నియామకాలు బయటకు తీసి మాట్లాడాలి అని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సంపత్‌కు దమ్ము ఉంటే తన పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతాం అని మాట్లాడిన మాట మీద కాంగ్రెస్ పార్టీ కట్టు బడి ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరగాలి అంటే 341 ఆర్టికల్ సవరణ కంటే చాలా మార్గాలు రాజ్యాంగంలో ఉన్న విషయాలు సంపత్ లాంటి జీవనోపాధి నాయకులకు అర్థం అయ్యే విషయాలు కావని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం 341 ఆర్టికల్ సవరణ కంటే ఉన్నతమైన ఉత్తమమైన మార్గం కోసం రోడ్ మ్యాప్ తయారు చేస్తున్న సంగతి సంపత్ లాంటి పరాన జీవులకు అర్థం కాదని అన్నారు. మాదిగ పేరు చెప్పుకొని రాజకీయాలు చేస్తున్న సంపత్ జాతి నిర్మాత అయిన మంద కృష్ణమాదిగ మీద మరోసారి ఆరోపణలు చేస్తే నాలుక కత్తిరిస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు. నీ జీవనోపాధి రాజకీయాల వల్లే అలంపూర్ నియోజక వర్గంలో పిల్డ్ అసిస్టెంట్ అనే చిరుద్యోగి చేతిలో ఘోర పరాజయం చవిచూసిన బుద్ధి రాకపోవడంనీ రాజకీయ అజ్ఞానానికి పరాకాష్టగా నిలుస్తుంది. నీ మాటలతో నీ రాజకీయ సమాధిని నువ్వే తొవ్వుకున్నావని హెచ్చరిస్తూ మందకృష్ణ మాదిగ మీద చేసిన వాక్యాలను బేషరత్తుగా ఉపసంహరించుకొని మాదిగ జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## డిజిటల్ ఎక్స్ రే మిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మఖ్తల్ మార్చి 22 (జనంసాక్షి)**




మఖ్తల్ పట్టణంలోని పాత ఆంధ్ర బ్యాంక్ లైన్ లో కిరణ్ డయాగ్నస్టిక్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ ఎక్స్ రే మిషన్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ల్యాబ్ క్రిష్ణమూర్తి, ఆశన్న, నేతలు రాజుల ఆశిరెడ్డి, లక్ష్మారెడ్డి, మహిపాల్ రెడ్డి, గడ్డంపల్లి హనుమంతు, గణేశ్ కుమార్, కట్టా సురేశ్ గుప్తా, క్రిష్ణయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 28న శాంతినగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీకి ఫిర్యాదు చేయవచ్చు

**గద్వాల నడిగడ్డ, మార్చి 22 (జనం సాక్షి)**

ఈనెల 28న గురువారం శాంతి నగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పిర్యాదు దారులకు అందుబాటులో ఉండనున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా ప్రజలకు సేవలందించే దృక్పథంతో గతంలో జిల్లా ఎస్పీ ఆఫీసు చుట్టూ తిరిగిన పని కావడం లేదని అపోహను పోగొట్టడానికి జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రీతి రాజ్ వడ్డేపల్లి మండల పిర్యాదిదారులు నేరుగా సంప్రదించి తమ పిర్యాదులను అందజేయవచ్చునాని, తమ సమస్యలను తెలిపేందుకు జిల్లా కేంద్రానికి రాలేని వారు, పిర్యాదులు పరిష్కారం కాలేదని బావించిన వారు, ఇతర బాధితులు ఎవరైన ఈనెల 28న గురువారం శాంతి నగర్ పోలీస్ స్టేషన్ లో నేరుగా తమను కలిసి పిర్యాదులు అందజేయవచ్చు అని జిల్లా ఎస్పీ రితి రాజ్ వడ్డేపల్లి మండల ప్రజలకు సూచించారు.పిర్యాదు దారులకు మరింత చేరువగా ఉండాలనే ఉద్యేశం శాంతి నగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించనున్న సందర్భంగా అక్కడి ప్రజలకు తమను కలుసుకునేందుకు అందుబాటులో ఉంటానని, ఎవరైన తమ సమస్యలను తెలిపేందుకు తమ పిర్యాదులు పరిష్కారం కాలేదని బావించిన వారు, ఇతర బాధితులు ఎవరైన నేరుగా తమను కలుసుకొని పిర్యాదులు అందజేయవచ్చు అని ఎస్పీ రీతిరాజ్ తెలిపారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**మొదటి పేజీ తరువాయి..**

పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండ మైజేషన్ ఈ నెల 26న నిర్వహించేందుకు డేటా బేస్ సిద్ధం చేసుకొని తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది కి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించు కొవాలని సూచించారు. పిఓలు, ఏపిఓలు, ఇతర పోలింగ్ సిబ్బందికి చేయ వలసిన విధులు, బాధ్యతల పై మాస్టర్ ట్రైనర్‌ల ద్వారా తగిన శిక్షణ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి పంపిణీ చేసిన మెటీరియల్ కాకుండా ఎన్నికల నిర్వహణకు అవసరమైన మెటీ రియల్‌ను స్థానికంగా సమకూర్చు కోవాలని ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ నోడల్ అధికారి అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలని అన్నారు. పోలీస్ నోడల్ అధికారి ఇతర జిల్లాల అధికారులతో అవసరమైన అనుమతులు జారీకి సమన్వయం తో పని చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు ప్రతి రోజు పర్యవేక్షించాలని, పోస్టర్‌లు, ఫ్లెక్సీలు తొలగించాలని, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు, పంచాయతీ కార్యదర్శులుతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లం ఘనలు లేకుండ చర్యలు తీసుకోవాలని అన్నారు. హెూం ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి 85 సంవత్సరాలు దాటిన వారికి, పిడబ్ల్యుడి ఓటర్ లకు ఫాం 12 డి పంపిణీ చేయాలని, పంపిణీ చేసి రసీదు తీసుకోవాలని, ప్రతి రోజూ రిపోర్ట్ అంద చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉండాలని,మోడల్ పోలింగ్ కేంద్రాలు, మహిళలు, యువత, పి.డబ్ల్యు.డి. నిర్వహించే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పి.డబ్ల్యా.డి ఓటర్‌లకు పోలింగ్ రోజున డి.అర్.డి. ఓ.దగ్గర డేటా తీసుకుని వారికి రవాణా సౌకద్యం ఏర్పాటు చేయాలని సంబంధిత నోడల్ అధికారులను ఆయన ఆదేశించారు. ఓటర్ జాబితా ఫారం 7, 8 పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని, అకౌంటింగ్ టీమ్‌లకు, ఎఫ్ఎస్‌టి, సి.విజిల్, సువిధ, ఎన్ కోర్ ఆప్లి కేషన్‌లపై శిక్షణ నివ్వాలని సూచించారు. ఎన్నికల పిర్యాదులు ఎప్పటి కప్పుడు పిర్యాదులు కేంద్రం ద్వారా పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివెంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, పార్లమెంట్ నియోజక వర్గం పరిధి లోని ఏ.అర్.ఓ లు పాల్గొన్నారు .

## వంశీ చందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మఖ్తల్ మార్చి 22 (జనంసాక్షి)**



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీ చందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి, పార్లమెంట్‌కు పంపించాలని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. మఖ్తల్ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో వంశీ చందర్ రెడ్డి డిజిటల్ ప్రచార వాహనాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు మరింత కష్టపడి పని చేసి, మఖ్తల్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక మెజారిటీ అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణేశ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ కట్టా సురేశ్ గుప్తా, మందుల నరేందర్, కావలి రాజేందర్, నూరుద్దీన్ , ఫయాజ్, లాలా, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలలో సరైన ధృవ పత్రాలు లేకుండా స్వాదీనం చేసుకున్న నగదు పరిశీలనకు జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు

- **స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువులు 24 గంటలలో పరిశీలించి రిలీజ్**
- **జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ జి రవి నాయక్**



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జిల్లాలో పోలీస్, ఎఫ్.ఎస్.టి సర్వేలెన్స్ టీమ్‌ల ద్వారా తనిఖీలలో తగిన ఆధారం లేకుండా అనుమానాస్పదంగా బావించి 50 వేల రూపాయలకు మించి తీసుకు వెళుతున్న నగదు,ఇతర వస్తువులు పై పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం, రెండవ ఫ్లోర్, రూమ్ నంబర్ 220 లో ఈ కమిటీ పని చేస్తుందని లోక్ సభ ఎన్నికల సందర్భంగా జిల్లా స్థాయి లో పోలీస్, సర్వేలెన్స్ బృందాలు స్వాదీనం చేసుకున్న నగదు , ఇతర వస్తువుల విడుదల చేసేందుకు సంబంధిత సహాయ రిటర్నింగ్ అధికారులు ద్వారా వచ్చిన కేసులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.రాఘువేందర్ రావు, జిల్లా ఆడిట్ అధికారి ఎం.శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి బి.పద్మ, ట్రెజరీ శాఖ ఊప సంచాలకులు బి.శ్రీనివాస్ లతో ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలిస్తుందని అన్నారు. పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వేలెన్స్ బృందాలు తనిఖీలో సరైన ధృవ పత్రాలు ఆధారాలు లేకుండా ఎఫ్.ఐ.అర్ లేకుండా స్వాధీనం చేసుకున్న నగదు బ్యాంక్, ట్రెజరీ లో డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు సమావేశం జరిపి ఆధారాలు లేకుండా పట్టుబడిన నగదు, వస్తువుల స్వాధీనం పై పోలీస్ పంచనామా కాపీ, డాక్యుమెంట్‌లు, ట్రెజరీ డిపాజిట్ రసీదు, పట్టుబడిన కేసులలో వ్యక్తులు సరైన ఆధారాలు సమర్పించిన కేసులలో 10 లక్షల లోపు వుంటే 24 గంటల లోపు రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. 10 లక్షల పై బడి నగదు, వస్తువులు స్వాదీనం చేసుకున్న కేసులలో వాణిజ్య పన్నుల శాఖ, ఇన్ కమ్ టాక్స్ శాఖ కు సమాచారం అందించి క్లియరెన్స్ రాగానే విడుదల చేస్తుందని అన్నారు. ప్రజలు ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకొని వెళ్లవద్దని ఆయన సూచించారు . ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే అట్టి మొత్తం సీజ్ చేసి, డిపాజిట్ చేయడం జరుగుతుందని, ఎన్నికలకు సంబంధం లేదని సరైన ఆధారాలను చూపిస్తే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు నగదును తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు .



# ఘనంగా శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిష్టాపన

**బెజ్జంకి, మార్చి 22, (జనం సాక్షి):**

మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ వద్ద శ్రీ విశ్వకర్మ ఆలయాన్ని నిర్మించి శుక్రవారం శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిష్టాపన చెశారు. మూడు రోజులుగా మహాగణపతి పూజ, క్షేత్రపాలక, నవగ్రహస్థాపన, యాగశాల బలిహరణతో పాటు యాగ్నయాగాదులతో కూడిన పూజలుమరియు స్వామి వారి శోభాయాత్ర, హననం, ఆలయసంస్కారం, యంత్ర శిల విగ్రహ ప్రతిష్ఠ స్థాపన,ప్రాణ ప్రతిష, కళ్యాణ్యానం, కళాహననం, నేత్రనిర్మోలనం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం శ్రీ గోవిందమాంబ సమేత విరబ్రహ్మేంద్రస్వామి వారల దివ్య కళ్యాణ మహెూత్సవం, కుంభప్రోక్షవా, అమృతస్నానం, మహదాశీర్వాచనంతో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి రోజు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి తీర్థప్రసాద వితరణ చేశారు.ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు కులభాందవులు పెద్ద ఎత్తున పాల్గోని స్వామి వారి ఆశిస్సులు తీసుకున్నారు.





# క్యాంపుకు తరలివెళ్లిన మల్దకల్ ఎంపీటీసీలు

**మల్దకల్ మార్చి 22 (జనం సాక్షి)**

స్థానిక సంస్థల ఉప ఎన్నిక ఈనెల 28వ తేదీన జరగడంతో క్యాంపు రాజకీయాలు జోరందుకున్నాయి.ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి శాసనసభ ఎన్నికలలో గెలుపొందినందుకు ఆయన రాజీనామా చేయడంతో ఉపఎన్నిక ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గత నెల నోటిఫికేషన్ విడుదల చేసింది. సీటును దక్కించుకునేందుకు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు జోరుగా కసరత్తు చేస్తున్నాయి. ఈ ఉపఎన్నికల్లో 1439 మంది జడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ కౌన్సిలర్లు ఓటు వేయనున్నారు. మల్దకల్ మండలంనుండి 13 ఎంపీటీసీలు గురువారం రాత్రి ప్రైవేట్ బస్సుల్లోని విహారయాత్రకు తరలి వెళ్లారు. బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కష్టపడుతున్నారు. గద్వాల బిఆర్ఎస్ పార్టీ చెందిన మున్సిపల్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు ఇటీవల కాంగ్రెస్ గూటికి చేరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థలలో టిఆర్ఎస్ పార్టీకి బలం ఉన్నప్పటికీ ప్రస్తుతం రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బలాబలాలు తారుమార య్యాయి.కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి పోటీలో నిలవడంతో ఇద్దరు అభ్యర్థులు బలమైన నాయకులు కావడంతో ఇద్దరి మధ్య తీవ్రంగా పోటీ నెలకొంది. ఎంపీటీసీ సభ్యులకు తాయిలాలు ప్రకటించడంతో ఇతర పార్టీలోకి వెళ్లకుండా జాగ్రత్తగా పడి గోవా టూర్‌కు తీసుకెళ్లారు. కొందరి ఎంపీటీసీలు ఫ్యామిలీతో రావాలని ఆహ్వానించినప్పటికీ కొందరు మహిళా ప్రజాప్రతినిధులు క్యాంపులకు దూరంగా ఉండి భర్తలను క్యాంపులకు తీసుకెళ్లారు.ఇన్ని రోజులు ఎంపిటిసిలను పట్టించుకోలేదని,ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పుణ్యమంటూ తమకు డిమాండ్ పెరిగిందని ఇరువురి పార్టీల నేతలు బంపర్ ఆఫర్ చేశారు. కానీ కొంతమంది ఎంపీటీసీలు కాంగ్రెస్‌లోకి వెళ్లి మళ్లీ తమ సొంత గూటికి చేరుకొని పార్టీలో కొనసాగుతున్నారు. వారం రోజులపాటు క్యాంపులో ఉండి నేరుగా ఈనెల 28వ తేదీన పోలింగ్ రోజున అక్కడ చేరుకొని ఓటు హక్కు వినియోగించుకుంటారు. విహార యాత్రలో పాల్గొంటున్న ఎంపీటీసీలు ఖర్చులంతా ఆయ పార్టీల అభ్యర్థులు భరించుకుంటున్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే అర్హత బొమ్మ శ్రీరాంకు లేదు

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్**



**కోహెడ మార్చి 22 (జనం సాక్షి):**

తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి మీకు లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వింజపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్ అన్నారు. గతంలో మీకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌస్ ఫెడ్ చైర్మన్ పదవి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. అలాగే హుస్నాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పదవి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా అని అన్నారు. మా గురువు బొమ్మ వెంకన్న కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి శాసన సభ్యులుగా అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని అన్నారు. మీకు ఏ మాత్రం రాజకీయ పరిజ్ఞానం లేకుండా కేవలం బండి సంజయ్ మెప్పు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పెప్పర్ స్ప్రే దాడికి భయపడకుండా పోరాటం చేసిన కరీంనగర్ ముద్దుబిడ్డ పొన్నం ప్రభాకర్ అని వారిని విమర్శించే అర్హత మీకు లేదని సుధాకర్ అన్నారు.బండి సంజయ్ లాగా పరువు తీసే విధంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి ఒప్పందాలు చేసుకోలేదని, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే బండి సంజయ్ ఇది వరకు తన పదవి కాలం లో ఏం అభివృద్ధి చేశారో బొమ్మ శ్రీరామ్ చెప్పాలని డిమాండ్ చేశారు.మీ నాన్న బొమ్మ వేంకన్న గారికి నాలుగు సార్లు పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని అన్నారు. కనీసం రాజకీయ పరిజ్ఞానం లేకుండా కేవలం బండి సంజయ్ మెప్పు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆరోపణ లు చేయడం సిగ్గు చేటని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమన్నారు. అలాగే మీకు రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని పొన్నం ప్రభాకర్ అన్ని రకాల సహాయ సహకారాలు అందించారని, కేవలం తన రాజకీయ లబ్దికోసం పార్టీ మారి ఈరోజు కాంగ్రెస్ పార్టీ నుండి హుస్నాబాద్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ మేరకు గెలిచి నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేస్తున్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తే ఊరుకునేది లేదని వెంటనే బొమ్మ శ్రీరామ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా పలుమారు సంతోష్ యాదవ్

**కోహెడ మార్చి 22 (జనం సాక్షి):**



కోహెడ మండల యాదవ సంఘం అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన పలుమారు సంతోష్ యాదవ్ ఎన్నికైనారు. శుక్రవారం మండల యాదవ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన యాదవ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు. మండల అధ్యక్ష ఎన్నికల కోసం పోటీని నిర్వహించగా ఈ పోటీలో బండ సుమన్ యాదవ్ పై పలుమార్ సంతోష్ యాదవ్ గెలుపొ ందారు. ఉపాధ్యక్షుడిగా అమ్ముల ఉపేందర్ ప్రధాన కార్యదర్శిగా ఇట్టబోయిన రమేష్ యాదవ్ సహాయ కార్యదర్శిగా తాడ చెట్టు దయానంద్ లు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల కుల సంఘం పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.